06ATP27_06ATP27.qxd 11-03-2023 PM 11:04 Page 1



## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ, పెనుకొండ సబ్ కలెక్టర్


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

**అమరాపురం, మార్చి11 ప్రభాతవార్త** : మండల కేంద్రంలో ఈనెల 13న జరుగు పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తికేయన్‌లు వేరువేరుగా సందశించారు. ఈసందర్భంగా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను సబ్ కలెక్టర్ సంబంధిత తహశీల్దార్ సురేష్‌కమార్, ఎంపిడిఓ మునిస్వామి లను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా జిల్లా ఎస్పీ డిఎస్పీ రెండు పోలింగ్ స్టేషన్లను సందర్శించి డిఎస్పీ ఉస్సేన్ పీరా సిఐ సురేష్‌బాబు ఎస్ఐ బి.టి వెంకటేశ్వర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు నిర్వహించాలని సంబంధిత పోలీసులకు ఆదేశించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి చర్యలు

**అమరాపురం, మార్చి 11 ప్రభాతవార్త** : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పెనుకొడ డిఎస్పీ ఉస్సేన్ పీరా తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్ నందు మడకశిర సిఐ సురేష్ బాబు, మడకశిర ఎస్ఐ వెంకటేశ్వర్ల సమక్షంలో స్థానిక పోలీసు సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. ముఖ్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి లోకేషన్‌కు ఒక ఎస్ఐతోపాటు పురుష, మహిళా పోలీసులతోపాటు సచివాలయ పోలీసులనుతీసుకుని బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. శనివారం డిఎస్పీ ఉస్సేన్ పీరా, సిఐ సరేష్‌బాబు ఎస్ఐ వెంకటేశ్వర్లు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు..

## సానిపల్లి సర్పంచ్ సోదరుడు ఆంజినేయులు మృతి

- నివాళుర్పించి పరామర్శించిన ఎమ్మెల్యే శంకర్‌నారాయణ


నివాళురల్పించి ఓదార్చుతున్న ఎమ్మెల్యే శంకర్ నారాయణ

**రొద్దం, మార్చి 11 ప్రభాతవార్త** : మండల పరిధిలోని సానిపల్లి గ్రామ సర్పంచ్ పరమేష్ సోదరుడు వైసీపీ సీనియర్ నాయకుడు ఆంజినేయులు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, ఎంపిపి చంద్రశేఖర్, నారాయణరెడ్డి, మారుతిరెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసులు నాయకులు వెళ్లి మృతుడు ఆంజినేయులు భౌతిక కాయానికి పూల మాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## సిఎం జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, మార్చి 11 ప్రభాతవార్త** : మేధావులు ఉండే పెద్దల సభను రద్దు చేయాలని తీర్మానం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు అడిగే హక్కు లేదని రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విమర్శించారు. శనివారం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డ రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కేవలం రాజకీయ నిరుద్యోగులకు అవకాశాలు కోసమే అధికార పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని, ఇలాంటి స్వార్థ ప్రయోజనాల కోసం పోటీ చేసిన వారికి తగిన బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. దొంగ ఓట్లతో గెలవడానికి అధికార పార్టీ ప్రయత్నిస్తోందని, ఎన్ని ప్రయత్నాలు చేసినా గెలిచేది ప్రజాస్వామ్యమే అన్నారు. కావున ఉద్యోగులు, నిరుద్యోగులు ఐక్యంగా అధికార పార్టీని ఓడించి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో తెలుగు దేశ పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి క్రింద రూ.2వేలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులు ఒకసారి ఆలోచించి వైకాపా ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగాఓడించాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తానని హామీ ఇచ్చిన సీఎం జగన్ ఉద్యోగ జాబ్ క్యాలెండర్‌ను ఇంత వరకు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ పిఆర్‌సి ఇచ్చినట్టే ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులకు భయబ్రాంతులకు గురి చేసి ఇబ్బందులకు గురి చేయడం తగదని మండి పడ్డారు.

## పోలింగ్‌బూత్‌లను సందర్శించిన సబ్ కలెక్టర్


పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

**అగళి, మార్చి 11 ప్రభాతవార్త** : 13వ తేది సోమవారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తోపాటు టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహిస్తారు. పోలింగ్ కేంద్రాలను అగళి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. 106, 208 పోలింగ్ స్టేషన్లను సబ్ కలెక్టర్ కార్తిక్ ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశ్యాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని తహశీల్దారు జీలాని, డిప్యూటీ తహశ్శల్దారు సుబ్బారావు, ఆర్ఐ గుర్రన్న, విఆర్ఓలను ఆదేశించారు. వీరి వెంట ఎస్ఃఐ లావణ్య పోలిస్ సిబ్బంది ఉన్నారు.

## ఈతకు వెళ్లి గల్లంతై శవమై తేలిన విద్యార్థి


మృతదేహాన్ని తీసుకొస్తున్న దృశ్యం

గల్లంతైన విద్యార్థి లోకేష్ ఫోటో

**అగళి, మార్చి 11 ప్రభాతవార్త** : మండల పరిధిలోని మధూడి గ్రామానికి చెందిన నలుగురు స్నేహితులు ధను, మను, హర్షవర్దన్, లోకేష్‌లు సెకండ్ స్టార్టర్‌డే కావడంతో పాఠశాలకు సెలువు వచ్చింది. సెలవు దినం కావడంతో స్నేహితులంతా కలిసి మధూడి సమీపంలోని సువర్ణ ముఖి నదిలో లోతుగా నిలిచిన నీళ్లలోకి ఈతకు వెళ్లగా అందులో ముగ్గురు ధను, మను, హర్షవర్దన్‌లు క్షేమంగా బయటికి రాగా లోకేష్ గల్లంతయ్యాడు. ఇతను 10వ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులకు ఒకే కుమారుడు. అల్లారు ముద్దుగా పెంచి చదివిస్తున్నారు. తీరా శనివారం రోజు స్నేహితుల జతలో ఈతకు వెళ్లిన లోకేష్, ఎంతకు బయటికి రాకపోవడంతో ఆ విషయం తెలుసుకున్న సహాయ సిబ్బంది, ఎస్ఐ లావన , జమేదార్ సూర్యప్రకాష్, కానిస్టేబుళ్లు శివన్న, నాయక్, ఈరన్న, బాలు తదితరులు ఈ గాలింపు చర్యల్లో పాల్గొని గల్లంతైన విద్యార్థి కోసం ముమ్మరంగా వెతుకుతున్నారు. ఆ విద్యార్థి ఆచూకి దొరుకుతుందా అని గ్రామస్తులంతా సువర్ణముఖి నది వద్దకు చేరి చూస్తున్నారు. దేవుని దయతో విద్యార్థి క్షేమంగా బయటికి రావాలని గ్రామస్తులు ప్రార్థిస్తున్నారు. కాని సాయంత్రం సుమారు 5.30 ప్రాంతంలో శవమై తేలడంతో బంధువులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

## పెన్నహోబిళంలో కన్నులపండువగా శ్రీవారి ప్రాకారోత్సవం

-శ్రీ లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు


శ్రీవారి పల్లకీ ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త** : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్సరం పాల్గుణ చవితి శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరిన ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బూదగవి గ్రామంవద్ద అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న కారు

-కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలు


గాయపడి బళ్లారి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల దృశ్యాలు

**ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త** : మండల పరిధిలోని బూదగవి గ్రామంవద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో శనివారం ఉదయం కారు చెట్టుకు ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదంలో అందులో ప్రయాణిస్తున్న నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...కర్నాటక రాష్ట్రం బళ్లారి నుండి టొయోటా పార్చునర్ వాహనం (నంబర్: కేఏ56 యం 0234) బెంగళూరుకు వెళుతుండగా వాహనం బూదగవి గ్రామంవద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని తప్పించబోయ అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్టుకు ఢీకొంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న బళ్లారికి చెందిన సిద్ధార్థ, నాగరాజ్, లింగరాజ్, దేవేంద్ర గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న 108 వాహనం ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని బళ్లారి ఆసుపత్రికి తరలించింది. ఇందులో తీవ్రంగా గాయపడిన లింగరాజ్‌కు మెరుగైన చికిత్సకై మరో ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఘటనపై పోలీసులు వివరాలు సేకరించారు.

## ఘనంగా ఈశ్వరుని విగ్రహప్రతిష్ఠ మహోత్సవం

-సునీతశంకర్‌లాల్‌నాయక్ ఆధ్వర్యంలో 28,29.30 తేదీల్లో శ్రీరామనవమి వేడుకలు -30న ఎద్దుల బండ్ల పోటీలు-మొదటి బహుమతి రూ.90 వేలు


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**గోరంట్ల, మార్చి 11 ప్రభాతవార్త** : మండ లంలోని కరావలపల్లి తాండా ఆంజనేయ స్వామి దేవాయం వద్ద ప్రతి ఏడాది ఆనవాయి తీగా నిర్వహిస్తున్న శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా దాదాపు 60 లక్షల రూపాయలతో పారిశ్రామికవేత్త కరావులపల్లి తాండావాసి సునీతరాణి, శంకర్‌లాల్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈశ్వరుని విగ్రహప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 28 నుండి 30వతేదీ వరకు మూడు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు, ఎద్దులబండ్ల పోటీలు, జిల్లాలోని ఎస్సీ ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎద్దుల పోటీల్లో గెలుపొందిన మొదటి విజేతకు 90 వేల రూపాయలు, రెండవ బహుమతి 70 వేల రూపాయలు, మూడవ బహుమతి 60 వేల రూపాయలు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఎద్దుల బండ్ల పోటీల్లో పాల్గొనదలచిన బండ్ల యజమానులు లాయర్ తిప్పేనాయక్ సెల్ 9440848975కు సంప్రదించి 500 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకుని రశీదు పొందాలన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు పెద్దఎత్తున భక్తులు, ప్రజలు హాజరై దేవుని కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ప్రత్యేక పూజా కార్య క్రమాల్లో పాల్గొనేందుకు శ్రీసత్యసాయి సెంటర్ ట్రస్ట్ ఆర్‌జె రత్నాకర్, జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్, జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, తదితర జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో గంపల రమణారెడ్డి, సర్పంచు ముసలిరెడ్డి, జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్, సర్పంచు రమారంగనాయక్, ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్‌నాయక్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులునాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ రాజేష్‌నాయక్, లాయర్ తిప్పేనాయక్, సోమందేపల్లి సర్పంచు గంగాదేవి, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించండి


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**గోరంట్ల, మార్చి 11 ప్రభాతవార్త** : పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటుతో ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని శనివారం మండలంలోని నార్సింపల్లి పంచాయతీ సర్పంచు లక్ష్మీదేవి గంగాధర్ ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. 13న జరుగు ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో భాగంగా పంచాయతీలోని సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రచారాన్ని నిర్వహిస్తూ పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి ఎంవి రామచంద్రారెడ్డిలకు ఓట్లు వేసి అఖండమెజార్టీతో గెలిపించి పశ్చిమరాయలసీమ అభివృద్ధికి బాటవేయాలని కోరారు.

## నేడు నింబగల్లు పిరమిడ్ ధ్యాన కేంద్రంలో గురు స్మరణోత్సవం

**ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త** : మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలోగల యోగి వేమన పిరమిడ్ ధ్యాన కేంద్రంలో ఈనెల 12వ తేదీన ఆదివారం ధ్యాన కేంద్రం 15వ వార్షికోత్సవం, గురు స్మరణోత్సవం జరుగుతుందని ధ్యాన కేంద్రం గురువు డి.శివకుమార్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ పిరమిడ్ ధ్యాన కేంద్రాల వ్యవస్థాపకులు బ్రహ్మర్షి పితామహ పత్రిజీ, జి.వెంకటేష్, శ్రీనివాసన్ చేసిన సేవలను స్మరించుకోవడం జరుగుతుందన్నారు. ధ్యానులు అందరూ తరలివచ్చి ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరిగే కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

## రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగుతోంది

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**గుంతకల్లు టౌన్, మార్చి 11 ప్రభాతవార్త** :


మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో విధ్వంసాలు సృష్టిస్తూ వైసిపి నాయకులు అరాచకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు జగదీష్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు స్థానాల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుతున్నాయని వీటిని ఎలాగైనా దక్కించుకోవాలన్న ఉద్దేశ్యంతో వైసిపి నాయకులు వి ధ్వంసాలకు పాల్పడుతున్నారన్నారు. శాసనమండలిలో వారి పార్టీ వారే వుండాలని ఇలా చేయడం దారుణమన్నారు. ఇతరులు నామినేషన్లు వేయడానికి మారువేషాల్లో రావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. 150 మంది ఎమ్మెల్యేల బలం వున్న మీరు అడ్డదారులు తొక్కాల్సిన అవసరం ఏముందన్నారు. ఒక్కొక్క ఉపాధ్యాయునికి 5 వేలు, పట్టభద్రులకు 2 వేలు ఇచ్చి ప్రలోభపెడుతున్నారన్నారు. ఉద్యోగులకు 1వతేదీన జీతాలు ఇవ్వలేని దౌర్భాగ్యస్థితిలో వుందన్నారు. వైసిపి బలపరిచిన అభ్యర్థులను ఓడించి ప్రజాసమస్యలపై పోరాడుతున్న కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించాలని కోరారు. అలాగే జిఒ నెంబర్-1పై ఈ నెల 20న తలపెట్టిన ఛలో అసెంబ్లీ ముట్టడికి అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, పట్టణ కార్యదర్శి గోపినాథ్, మండల కార్యదర్శి రాముడాయల్, సహాయ కార్యదర్శి రామాంజినేయులుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఉపాధ్యాయుడు మృతి


మృతి చెందిన జాఫర్ (ఫైల్‌ఫోటో)

**గుత్తి, మార్చి 11 ప్రభాతవార్త** : పట్టణంలోని జెండావీధిలో నివాసం వుంటున్న జాఫర్ (54) అనే ఉపాధ్యాయుడు శనివారం తెల్లవారుజామున అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఇటీవల పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతున్న అతను తీవ్ర అస్వస్థతకు గురికావడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన గుత్తి ఆర్ఎస్‌లోని నెంబర్-1 పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. మృతునికి భార్య, ముగ్గురు సంతానం వున్నారు. ఆయన మృతి పట్ల వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి


రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన దృశ్యం

**గుత్తి, మార్చి 11 ప్రభాతవార్త** : గుత్తి శివారు ప్రాంతంలో 44వ జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. హైదరాబాద్ నుండి బెంగుళూరుకు వెళుతున్న లారీని వెనుక వైపు నుండి మోటర్‌సైకిల్ ఢీ కొంది. ఈ సంఘటనలో బైకులో ప్రయాణిస్తున్న రాజేష్, నిఖిల్‌యాదవ్‌లు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ నిఖిల్‌యాదవ్ (24) మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన రాజేష్ పరిస్థితి విషమంగా వుండడంతో అనంతపురంకు తరలించారు. ఈ సంఘటనపై ఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించండి

-ప్రచారం నిర్వహించిన సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్


ప్రచారం నిర్వహిస్తున్న సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్

**గోరంట్ల, మార్చి 11 ప్రభాతవార్త** : ఈ నెల 13న జరుగు పశ్చిమరాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎన్నికల్లో విద్యావంతులు, ఉద్యోగులు వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థులను మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటుతో ఆశీర్వదించి గెలిపించాలని శనివారం మండలంలోని మల్లాపల్లి పంచాయతీలోని సచివాలయం ఉద్యోగులతో పాటు విద్యావంతులకు జగనన్న చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి ఎంవి రామచంద్రారెడ్డిలకు ఓట్లు వేసి అఖండమెజార్టీతో గెలిపించి పశ్చిమరాయలసీమ అభివృద్ధికి బాటవేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు శివనంద, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం పాదయాత్ర


పాదయాత్ర చేస్తున్న దశ్యం

**గుత్తి, మార్చి 11 ప్రభాతవార్త** : రాష్ట్ర వ్యాప్తంగా వరుణుడు కరుణించి సకాలంలో వర్షాలు కురవాలని, ప్రజలు సుభిక్షంగా వుండాలని ఆకాంక్షిస్తూ శనివారం మండలంలోని బసినేపల్లి గ్రామం నుండి ప్రధాన అర్చకులు సుదీంద్రనాథ్ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమైంది. గుట్టపై వెలసిన గద్దెరాళ్లతిమ్మప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పిమ్మట కాలినడకన 40 కిలోమీటర్ల వున్న కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానానికి పలువురు ఔత్సాహికులు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ శోభకృత్ నామసంవత్సరంలో వర్షాలు కురిసి పంటలు పండి ప్రజలు సంతోషంగా వుండాలన్న లక్ష్యంతో పాదయాత్ర చేపట్టామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డిఓ కార్తిక్


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డిఓ కార్తిక్

**గుడిబండ, మార్చి 11 ప్రభాతవార్త** : పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గుడిబండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ కార్తిక పరిశీలించారు. తదనంతరం ఆయన పోలింగ్ కేంద్రానికి వచ్చే పిఓలకు ఓటర్లకు సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ మహమ్మద్ బిలాల్, సబ్ ఇన్స్‌పెక్టర్ ముని ప్రతాప్, ఏఎస్ఐ చంద్రశేఖర్, మండల సర్వేయర్ పుట్టరాజు, విఆర్ఓ వలి సాబ్, వీఆర్ఏ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించండి

- జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్


మాట్లాడుతున్న జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్

**గుడిబండ, మార్చి 11 ప్రభాతవార్త** : ఉపాధ్యాయ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలిపించాలని తేదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను పట్టభద్రులను వంచించిన జగన్‌మోహన్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఉపాధ్యాయులు నిరుద్యోగులను కోరారు. అదే విధంగా భావి భారత పౌరులను దేశానికి అందించే ఉపాధ్యాయులను జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముప్పు తిప్పలు పెడుతోందని దుయ్యబట్టారు. అలాగే గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని అందించి వారిని ఆదుకున్నారని జగన్ ప్రభుత్వం వచ్చాక వాటిని రద్దు చేసి నిరుద్యోగులను గాలికి వదిలేసిందని అన్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు నిరుద్యోగులు ఆలోచించి రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ బలపరిచిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఆర్డిటి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం


మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ, మార్చి 11 ప్రభాతవార్త** : మండల పరిధిలోని కొంకల్లు గ్రామంలో ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సిడిసి మెంబర్లు, మహిళా సంఘాల సభ్యులు, యానిమేటర్లు, పాల్గొని ఆర్డిటి సంస్థ నిరుపేదలకు, మహిళలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను, ఉన్నత విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతను కొనియాడారు. ఈ కార్యక్రమంలోఆర్డిటి సీఓ తిప్పేస్వామి, యానిమేటర్ లలితమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త మంజుళ, ఆశా వర్కర్, గిరిజమ్మ, సిడిసి మెంబర్లు హనుమంతరాయప్ప, కవిత హనుమక్క, రాధమ్మ, గ్రామ సమాఖ్య మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


## పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించండి

-ప్రచారం నిర్వహించిన సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్

**గోరంట్ల, మార్చి 11 ప్రభాతవార్త** : ఈ నెల 13న జరుగు పశ్చిమరాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎన్నికల్లో విద్యావంతులు, ఉద్యోగులు వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థులను మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటుతో ఆశీర్వదించి గెలిపించాలని శనివారం మండలంలోని మల్లాపల్లి పంచాయతీలోని సచివాలయం ఉద్యోగులతో పాటు విద్యావంతులకు జగనన్న చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి ఎంవి రామచంద్రారెడ్డిలకు ఓట్లు వేసి అఖండమెజార్టీతో గెలిపించి పశ్చిమరాయలసీమ అభివృద్ధికి బాటవేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు శివనంద, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, తదితర నాయకులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్


## ప్రజా సంక్షేమం కోసం పాదయాత్ర

**గుత్తి, మార్చి 11 ప్రభాతవార్త** : రాష్ట్ర వ్యాప్తంగా వరుణుడు కరుణించి సకాలంలో వర్షాలు కురవాలని, ప్రజలు సుభిక్షంగా వుండాలని ఆకాంక్షిస్తూ శనివారం మండలంలోని బసినేపల్లి గ్రామం నుండి ప్రధాన అర్చకులు సుదీంద్రనాథ్ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమైంది. గుట్టపై వెలసిన గద్దెరాళ్లతిమ్మప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పిమ్మట కాలినడకన 40 కిలోమీటర్ల వున్న కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానానికి పలువురు ఔత్సాహికులు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ శోభకృత్ నామసంవత్సరంలో వర్షాలు కురిసి పంటలు పండి ప్రజలు సంతోషంగా వుండాలన్న లక్ష్యంతో పాదయాత్ర చేపట్టామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న దశ్యం

## ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు యం.రాజు అరెస్టు

-కొనకొండ్ల గ్రామానికి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

**ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త**

ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు యం.రాజును శనివారం తెల్లవారుజామునే ఉరవకొండ పోలీసులు అరెస్టు చేశారు. వ జ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో శుక్రవారం రాత్రి ఎస్సీ, బీసీ సామాజికవర్గాలకు మధ్య పెద్దఎత్తున ఘర్షణ చోటు చేసుకొని ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారు గాయపడగా వారిని పరామర్శించడానికి ఆయన గ్రామానికి వెళుతున్నారన్న సమాచారంతో పోలీసులు యం.రాజును ముందస్తు అరెస్టు చేశారు. మధ్యాన్నం వరకు పోలీస్ స్టేషన్‌లో ఉంచి ఆపై సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా యం.రాజు విలేఖరులతో మాట్లాడుతూ దళితులపై దాడిచేసిన వారిని వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం పునర్‌నిర్మాణానికి ఏర్పాట్లు

-శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి ఆలయం
-ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సహాయం అమోఘం
-గ్రామ భక్తుల సహకారంతో రూ.25 లక్షలు విరాళాలు సేకరణ
-ఆలయం నిర్మాణానికి రూ.కోటి మంజూరు



ప్రస్తుతం వున్న శ్రీచెన్నకేశవస్వామి ఆలయం, స్వామి మూలవిరాట్టు

**యాడికి, మార్చి 11 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీచెన్నకేశస్వామి, శ్రీఆంజనేయస్వామి ఆలయ పునర్‌నిర్మాణానికి మార్గం సుగమమైనట్లు ఆలయ కమిటీ సభ్యులు శివ, రాజశేఖర్, తలారి నాగేష్, అర్చకులు కిట్టుస్వామి తెలిపారు. ఈ ఆలయాన్ని శ్రీకృష్ణదేవరాయల చక్రవర్తి 1509-1529లో నిర్మించినట్లు ఆధారాలు వున్నాయి. ఆలయంలో శ్రీలక్ష్మీదేవి, శ్రీఆంజనేయస్వామి ఉపాలయాలు వున్నాయి. మహిమాన్వితుడైన శ్రీలక్ష్మీచెన్నకేశస్వామి భక్తులు కోరిన కోర్కెలు నెరవేరుస్తూ భక్తుల కొంగుబంగారమై విరాజిల్లుతున్నారు. పూర్వం నుండి ప్రతి ఏడాది తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకుని స్వామివారి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయానికి కొంత స్థలాన్ని ఇచ్చి దాత, గ్రామపెద్ద బాలసుబ్బన్న తెలిపారు. పురాతనమైన ఈ ఆలయాన్ని పునర్‌నిర్మించాలని గ్రామస్తులు నిర్ణయించుకుని ప్రభుత్వ సహాయం అర్థించారు. అందుకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పూర్తి సహాయ సహకారాలు అందించి గ్రామ భక్తుల నుండి సేకరించిన 25 లక్షల విరాళాలకు ప్రభుత్వం నుండి కోటి రూపాయలు మంజూరు చేసినట్లు ఆలయ ధర్మకర్త శివ, రాజశేఖర్, తలారి నాగేష్, మోటుపల్లి రవికాంత్, రామానాయుడు తెలిపారు. సంస్కృతి, సాంప్రదాయాలకు అనుగుణంగా ఆగమశాస్త్ర ప్రకారం ఆలయాన్ని నిర్మించనున్నట్లు అర్చకులు కిట్టుస్వామి తెలిపారు. మార్చి నెలలోనే దేవాదాయశాఖ అధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామభక్తులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్వరలోనే ఆలయ అభివృద్ధి కార్య క్రమాలు ప్రారంభించనున్నట్లు సర్పంచు తలారి అరుణ నాగేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి గ్రామభక్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించిన అధికారులు

**యాడికి, మార్చి 11 ప్రభాతవార్త**



ఉపకేంద్రాలను సందర్శిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

మండల కేంద్రంలో శనివారం వైద్యఆరోగ్యశాఖ అధికారులు పలు అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించారు. ఇందులో భాగంగా అంగన్‌వాడి కేంద్రం-1ని సందర్శించి అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలకు ఆరోగ్య సూత్రాల గురించి వివరించారు. ప్రస్తుతం మలేరియా జ్వరాలు వ్యాపిస్తున్న నేపథ్యంలో మలేరియాకు కారణమైన దోమల బారి నుండి మనము రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. దోమ తెరలు తప్పకుండా వాడాలని, ఇంటి పరిసరాల్లో నిల్వ వున్న మురుగునీటిలో దోమలు వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం వారు సరఫరా చేసిన ఔషధాలను చల్లాలని, తదితర పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారులు సత్యనారాయణ, వెంకటేశ్వర, ఎంపిహెచ్ఇఒ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీరంగనాథుడు

**తాడిపత్రిరూరల్, మార్చి 11 ప్రభాతవార్త**



మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

## శేషవాహనంపై దర్శనమిచ్చిన శ్రీవారు

**యల్లనూరు, మార్చి 11 ప్రభాతవార్త**



శేషవాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటరమణస్వామి

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, హోమాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి శేషవాహనంపై వుంచి మెయిన్‌బజార్, కోటవీధిలో అంగరంగవైభంగా మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# ప్రతి కార్మికుడు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

-పరిశ్రమల డిప్యూటి ఇన్‌స్పెక్టర్ కేశవులు



ఉద్యోగులు, కార్మికులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**తాడిపత్రిరూరల్, మార్చి 11 ప్రభాతవార్త**

ప్రతి కార్మికుడు భద్రతపై అవగాహన కలిగి వుండాలని పరిశ్రమల డిప్యూటి ఇన్‌స్పెక్టర్ కేశవులు పేర్కొన్నారు. మండలంలోని తలారిచెరువు గ్రామ సమీపం లోని పెన్నాసిమెంట్స్‌లో శనివారం 52వ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార యక్రమానికి పరిశ్రమల డిప్యూటి ఇన్‌స్పెక్టర్ కేశవులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా ఆయన భద్రతా పతాకాన్ని ఆవిష్కరించి ఉద్యోగులు, కార్మికులతో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్మికుడు భద్రతపై అవగాహన కలిగి వుండాలని, ప్రతి ఒక్కరు భద్రత నియమాలు పాటించడం ద్వారా అనేక ప్రమాదాల బారి నుండి రక్షించుకోవచ్చున్నారు. ఇందులో భాగంగా భద్రతా నియమాలపై ఉద్యోగులు, కార్మికులకు వ్యాసరచన, చిత్రలేఖనం, భద్రతా నినాదాలపై పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ పివి క్రిష్ణయ్య యాదవ్, బోయరెడ్డిపల్లి పెన్నాసిమెంట్స్ జనరల్ మేనేజర్ జగదీశ్వర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, రవీంద్రరెడ్డి, హెచ్‌ఆర్ మేనేజర్లు సత్యసాయి, విఎస్ సుబ్రమణ్యం, ఇతర ఉన్నత ఉద్యోగులు, పరిశ్రమ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి

**తాడిపత్రిఅర్బన్, మార్చి 10 ప్రభాతవార్త**



ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

మండలంలోని వీరాపురం గ్రామం వద్ద వున్న స్టీల్‌ప్లాంట్‌లో ప్రమాదవశాత్తు రాఘవేంద్ర అనే కార్మికుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. సమాచారం తెలుసుకున్న సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య, మండల కార్యదర్శి నాగరంగయ్యలు మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని స్టీల్‌ప్లాంట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం కార్మికుడు మృతి చెందితే కుటుంబీకులకు తెలియచేయాలన్నారు. కానీ దీనికి విరుద్ధంగా కుటుంబీకులకు సమాచారం ఇవ్వకుండా గుట్టుచప్పుడు కాకుండా భౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎంతో మంది కార్మికులు స్టీల్‌ప్లాంట్‌లో పనిచేస్తున్నారని అలాంటి కార్మికులకు భరోసా కల్పించకుండా ఇలా మోసపూరిత వ్యవహారం దర్మార్గమైన చర్యన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం దిగివచ్చి మృతుని భార్యకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. మృతుని కుటుంబానికి పారితోషికం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరగకపోతే బాధితులతో కలిసి నిరాహారదీక్ష చేస్తామని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. అనంతరం సిపిఐ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి విడుదల చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఐ నాయకులు, మృతుని బంధువులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, మార్చి 10 ప్రభాతవార్త**



ప్రార్థనల్లో పాల్గొన్న జె.సి అశ్మిత్‌రెడ్డి

మండలంలోని తలారిచెరువు గ్రామ సమీపంలోని హాజివలి దర్గాలో జరుగుతున్న ఉరుసు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్గాలో వెలసిన హాజివలి స్వామిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం

**తాడిపత్రిఅర్బన్, మార్చి 11 ప్రభాతవార్త**



ప్రచారం నిర్వహిస్తున్న మల్లికార్జున

ఎంఎల్‌సి ఎన్నికలను పురస్కరించుకుని టిడిపి కౌన్సిలర్ మల్లికార్జున శనివారం పట్టణంలోని 30వవార్డులో వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 30వవార్డులో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వివిధ రంగాల్లో పనిచేస్తున్న యువతను కలిసి గ్రాడ్యుయేట్ ఓటు యొక్క ప్రాధాన్యతను తెలియచేశారు. చట్టసభల్లో మీ గొంతు వినిపించడానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కృషి చేస్తారని అందుకే మీ మొదటి ప్రాధాన్యత ఓటును టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన రమేష్‌రెడ్డి



వధూవరులతో రమేష్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, మార్చి 11 ప్రభాతవార్త**

పట్టణంలోని బాలాజీఫంక్షన్‌హాల్‌తో పాటు బుక్కరాయసముద్రం, అనంతపురంలోని అంబేద్కర్‌భవన్‌లో శనివారం జరిగిన పలు వివాహ వేడుకలకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహానికి రమేష్‌రెడ్డితో పాటు పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుర్లి ఉత్తమరెడ్డి చేసిన సేవలు కలకాలం గుర్తిండి పోతాయి: మాజీ మంత్రి పల్లె



నివాళులు అర్పిస్తున్న పల్లె

**ఓబుళదేవరచెరువు, మార్చి 11, ప్రభాతవార్త**

మాజీ సమితి అధ్యక్షుడు, సర్పంచ్, ఖాద్రీ లక్ష్మినరసింహస్వామి పాలక మండలి మాజీ సభ్యుడు స్వర్గీయ కుర్లి ఉత్తమరెడ్డి ప్రజలకు చేసిన సేవలు కలకాలం గుర్తిండిపోతాయని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని ఉంట్లవారిపల్లిలో కుర్లి ఉత్తమరెడ్డి కుమారులు మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి, రంగారెడ్డి, రాజగోపాల్, జడ్పిటిసి దామోదర్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం మొదటి వర్ధంతి వేడుకల్లో పల్లె పాల్గొన్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుర్లి ఉత్తమరెడ్డి ఎన్నో దశాబ్దాలుగా వివిధ రాజకీయ హోదాల్లో పనిచేశారని పల్లె పేర్కొన్నారు. తిప్పేపల్లికి 20 సంవత్సరాలుగా దీర్ఘకాలికంగా సర్పంచ్‌గా సేవలందించి ప్రజల హృదాయాల్లో నిలిచిపోయారన్నారు. ఆయన ఎక్కడున్నా ఆత్మకు శాంతి చేకూరాలని ఆదేవున్ని వేడుకున్నానన్నారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, టిడిపి నాయకులు రాజారెడ్డి, జాకీర్, కొండే ఈశ్వరయ్య, జయచంద్రారెడ్డి, కంచి సురేష్, రంగారెడ్డి, నల్లపరెడ్డి, బోనాల రామాంజినేయులు ఉన్నారు.

## వెన్నపూసను గెలిపించి జగన్‌కు మరింత ప్రోత్సాహం అందిద్దాం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, మార్చి 11, ప్రభాతవార్త**

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించి ఆంధ్రప్రదేశ్ అభివృద్దే ధ్యేయంగా ముందుకు దూసుకువెళుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి మరింత ప్రోత్సాహం అందిద్దాం అని మండల కన్వీర్ మద్దే రాజునాయుడు పట్టభద్రులను కోరారు. సర్పంచ్ చిట్వేల్ బాబాఫక్రుద్దీన్, నాయకులు శ్రీనివాసరెడ్డి, సుధాకర్‌రెడ్డి, డీలర్ బయపరెడ్డి, ఇద్దే భాస్కర్‌రెడ్డిలతో కలిసి శనివారం ఇనగలూరు పంచాయితీ పరిధిలోని గాజుకుంటపల్లిలో ఎన్నికల నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రులను కలిసి వైసిపి అభ్యర్థి వెన్నపూసకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

**తనకల్లు, మార్చి 11, ప్రభాతవార్త:**

కదిరి టిడిపి నియోజకవర్గ కందికుంట వెంకటప్రసాద్ సూచనల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం తనకల్లు మండలం తవళం పంచాయతీలోని బండివారిపల్లి, గందోడివారిపల్లి, మార్కురివాళ్ళ పల్లి, శింగిరి వాండ్లపల్లి, గంగసానివారిపల్లి,బొంతలపల్లి, చీకటిమానిపల్లి, ఉస్తినిపల్లి, కొక్కంటి క్రాస్ గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని పట్టభద్రులైన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పెందుర్తి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బండారు మనోహర్‌నాయుడు, మండల కన్వీనర్ తొట్లిరెడ్డి శేఖర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ జెరిపిటి రవి, మాజీ జెడ్పిటిసి రవీంద్రరెడ్డి, పిసి మల్లికార్జున, ప్రధాన కార యదర్శి నాగేంద్రప్రసాద్, మండల యువత అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్,తవళం ట్రస్ట్ రమణయ్య, సొంపాలెం నాగభూషణ, శ్రీధర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, పులి మహేష్, చెన్న కృష్ణ,ఆనంద్, మల్‌రెడ్డి, శంకర్, క్రిష్టప్ప, సత్యనారాయణరెడ్డి, ఖాన్, షబ్బీర్, మహేశ్వర్‌రెడ్డి, నారాయణస్వామి, రెడ్డెప్ప, భాస్కర్, విశ్వనాథ్, నరేష్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల వితరణ



23వ వార్డులో కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లం వీరభద్రప్ప, ఎం.దివాకర్‌బాబులు

**బళ్లారి, మార్చి11, ప్రభాతవార్త**

రానున్న విధానసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార అస్త్రంగా చేపట్టిన కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల వితరణ అభియాన్ కార్యక్రమాన్ని స్థానిక 23వ వార్డులో తాళూరు రోడ్డు మహానందికొట్టం శ్రీనాగప్పకట్ట ప్రాంతంలో ఆదివారంనాడు శ్రీకారం చుట్టారు. కేపీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అల్లం వీరభద్రప్ప నేతృత్వంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి ఎం.దివాకర్‌బాబుల సమక్షంలో బళ్లారి జిల్లా కాంగ్రెస్‌సమితి అధ్యక్షులు మహ్మద్‌రఫిక్‌లు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల్ని సార్వజనికులకు పంపిణీ చేసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయడమేగాకుండా ప్రతి ఇంటికి ఒక మహిళకు ప్రతినెలా రూ.2 వేలు సహాయధనంగా పంపిణీ చేయడం జరుగుతుంది. అలాగే బీపీఎల్ రేషన్‌కార్డులు కలిగి ఉన్న ప్రతిఒక్కరికీ నెలకు 10 కేజీల చొప్పున రేషన్ బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని మద్దతు తెలిపి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సీఎం సిద్ధరామయ్య అధికార వ్యవధిలో జారీ చేసిన అనేక భాగ్య యోజనల నుంచి రాష్ట్రంలోని నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ప్రయోజనం కలిగిందని, అదేవిధంగా అభివృద్ధి యోజనలు రాష్ట్రంలో అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీకి మీరంతా మద్దతు తెలపాలని ఓటర్‌లకు డీసీసీ అధ్యక్షులు మహ్మద్‌రఫిక్ విజ్ఞప్తి చేశారు. 23వ వార్డు కార్పొరేటర్ పి.గాదెప్ప, పేరంవివేక్(విక్కి), పార్టీ నాయకులు వీరేంద్రకుమార్, జెడ్పీ మాజీ సభ్యుడు అల్లంప్రశాంత్, కేపీసీసీ మీడియా ఇన్‌చార్జి వెంకటేష్‌హెగడే, బళ్లారి నగర జిల్లా కాంగ్రెస్‌సమితి కార్మిక విభాగం అధ్యక్షుడు లక్ష్మణ్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలుపుకై చైర్‌పర్సన్ ప్రచారం

**కదిరి, మార్చి 11 ప్రభాతవార్త**



ప్రచారం నిర్వహిస్తున్న చైర్‌పర్సన్

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శనివారం కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజుముస్షీసా సాధిక్ ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైసిపి తరుపున బలపర్చిన ఎమ్మెల్సీలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని వలిసాబ్ రోడ్డు, చౌకు, జౌకుపాళ్యం వీధులలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్ షాను, పరికి సాధిక్‌లు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**కదిరి టౌన్, మార్చి 11 ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ తరుపున పోటీ చేస్తున్న బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని శనివారం బిజెపి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు డిఎల్.ఆంజినేయులు, అసనాపురం చంటి, జి.వెంకటేష్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి మైనుద్దీన్‌లు, ఇంటింటా తిరిగి పట్టభద్రుల పట్టభద్రులను ఓటు వేయాలని అభ్యర్థించారు. పెట్రోల్ బంకులు, పోలీసు క్వార్టర్స్, షాపింగ్ మాల్స్‌లో ఉన్న పట్టభద్రులను డిఎల్ ఆంజినేయులు అభ్యర్థించారు.

## ఘనంగా కస్తూర్బా పాఠశాలలో సరస్వతి పూజ

**నల్లమాడ మార్చి 11 ప్రభాతవార్త,**



పాఠశాలలో పూజ నిర్వహిస్తున్న దృశ్యం

స్థానిక కస్తూర్బా పాఠశాలలో శనివారం సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. పదవతరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని, అదే విధంగా పాఠశాలకు, తల్లితండ్రులకు మంచిపేరు తీసుకు రావాలని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్ఓ శోభారాణి, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ఓటు వేయండంటూ అభ్యర్థిస్తున్న వైసిపి నాయకులు

**తనకల్లు, మార్చి 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ బాలసముద్రం, గోవిందు వారిపల్లి, మారప్పగారిపల్లి గ్రామాలలో ఎమ్మెల్యేడాక్టర్ పివి సిద్దారెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ఎమ్మెల్సీన ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసాపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నుపూసల రవింద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రహంతుల్లా, మైనార్టీ నాయకుడు బాబా ఫ క్రుద్దీన్, పొలం సిద్దారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శీన, వెంకటనారాయణ, శ్రీరాములు, శంకర్‌రెడ్డి, హయూబ్, నక్కల శివకుమార్, పెద్దన్నలు పాల్గొన్నారు.

## పట్టాలు పంపిణీ చేయకపోతే ఎన్నికలు బహిష్కరిస్తాం



నిరసన తెలియజేస్తున్న 34వ వార్డు ప్రజలు

**బళ్లారి, మార్చి11, ప్రభాతవార్త**

బళ్లారి రూరల్ విధానసభ క్షేత్రం పరిధిలోని బళ్లారి నగరపాలికె 34వ వార్డు రాజీవ్‌గాంధీ నగర్, జయనగర్ ప్రాంతాల ప్రజలకు ఇళ్ల హక్కు పత్రాలు పంపిణీ చేయాలని, లేకపోతే ఎన్నికలు బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారంనాడు సమావేశమైన స్థానికులు తమకు పక్కా పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ కొంతసేపు నిరసన ప్రదర్శన చేపట్టారు. సుమారు 70 సంవత్సరాలుగా రాజీవ్‌గాంధీనగర్, జయనగర్‌లలో నివసిస్తున్న తమకు ఇళ్ల పట్టాలు లేకపోవడంతో కనీస సౌకర్యాల నుంచి తాము వంచనకు గురవుతున్నామని, ఎన్ని ప్రభుత్వాలు మారినా నాయకులు తమకు పక్కా ఇళ్ల పట్టాలు ఇవ్వడంలేదని ఆరోపించారు. ఈ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ వెనకబడిన వర్గాలకు చెందిన ప్రజలు, నిరుపేదలు, మధ్యతరగతివారు సుమారు 300 కుటుంబాలు ఉన్నట్లు, పలువురు 40 సంవత్సరాలుగా హక్కు పత్రాల కోసం స్థానిక పెద్దలు కొందరు పోరాటం చేస్తూ వచ్చారని, ఎన్నోసార్లు హామీలు ఇచ్చిన రాజకీయ నాయకులకు, జిల్లాధికారికి వినతి పత్రాలు అందజేసి తమ డిమాండ్లు పరిష్కరించాలని ప్రాధేయపడినా ఇళ్ల పట్టాలు పంపిణీ చేయలేదని, తమ పోరాటం అరణ్యరోదనగానే మిగిలిందని వాపోయారు. ఎన్నికల సమయంలో తమను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని అనంతరం తమ సమస్యల పట్ల తిరిగి చూడకుండా నిర్లక్ష్యం వహించారని స్థానికులైన శివరామ్, షణ్ముఖ, వెంకటేష్, ఈరన్న, బాబు, నారాయణ, వసంతమ్మ, కట్టేస్వామి, తుకారామ్, జంబునాథ్ తదితర మహిళలు, నాయకులు తెలిపారు.

## 15న బహిరంగవేలం

**తాడిపత్రిరూరల్, మార్చి 11 ప్రభాతవార్త**

మండలంలోని గంగాదేవిపల్లి గ్రామంలో వెలసిన శ్రీగంగాభవాని దేవస్థానంకు సంబంధించి టెంకాయలు, తలనీలాలు, వసతిగదుల నిర్వహణ, హోటల్ నిర్వహణ కొరకు ఈ నెల 15వతేదీ బుధవారం ఉదయం 11 గంటలకు ఆలయం ఆవరణలో బహిరంగవేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుండి 2024 ఉగాది పండుగ వెనుక రోజు వరకు టెంకాయలు విక్రయించుకొను హక్కు, తలనీలాలు సేకరించుకొను హక్కు, వసతి గదులు నిర్వహించుకొను హక్కు, హోటల్ నిర్వహించుకొను హక్కు కొరకు వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనే వారు 20 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఇఒ తెలిపారు.

# ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో వజ్ర



ప్రజలను ఆప్యాయతగా పలకిరుస్తున్న వజ్ర భాస్కర్‌రెడ్డి

**తనకల్లు, మార్చి 11, ప్రభాతవార్త:**

ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా నేడు కదిరి నియోజకవర్గంలోని తనకల్లు మండల పరిధిలోని బొంతలపల్లి, పాలంవారిపల్లి గ్రామాలలో భారతీయ జనతాపార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి పర్యటించి దేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేద ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ్, సోమశేఖర్, బాలాజీ, వెంకట్రామిరెడ్డి, రెడ్డెప్ప, హసనాపురం చంటీలు పాల్గొన్నారు.

